KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 67 | సోమవారం 23 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## నేటి మాట


తనను తాను చిన్నబుచ్చుకోవడం అన్ని ఇతర బలహీనలకంటే పెద్ద బలహీనత



-స్వామి వివేకానంద

## ముగిసిన మావోయిస్టు సాయుధ పోరాట అధ్యాయం

# అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి సరెండర్!


2 లో

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నాలుగు దశాబ్దాలకు పైగా దేశాన్ని ఉడికించిన మావోయిస్టు సాయుధ పోరాటం చరమాంకానికి చేరుకుంది. తెలంగాణ పోలీసుల సంచలన 'ఆపరేషన్ కగార్' లో భాగంగా మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, అగ్రనేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతితో పాటు పొలిట్ బ్యూరో మెంబర్ మల్లా రాజిరెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయారు. అయితే, అగ్రనేతల సరెండర్ల విషయాన్ని అందరికంటే ముందే 'దిశ' వెలుగులోకి తీసుకురావడం పట్ల పాఠకుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

ఎస్ఐబి ఎదుట ఆ ఇద్దరు సరెండర్!

గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉంటూ ఉద్యమాన్ని నడిపిస్తున్న దేవ్‌జీ, తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) అధికారుల ఎదుట లొంగిపోయినట్లుగా తెలుస్తోంది. ఆయనతో పాటు మల్లా రాజిరెడ్డి ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులకు చిక్కారు. వీరిద్దరితో పాటు మరో 16 మంది కీలక మావోయిస్టులు సరెండర్ అయినట్లుగా సమాచారం. దీనిపై మరో రెండు రోజుల్లో పోలీసులు అధికారిక ప్రకటన చేస్తూ వారిని మీడియా ముందుకు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జగిత్యాల జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ పగ్గాలు చేపట్టారు. కేంద్ర కమిటీ సెక్రటరీగా ఉంటూ దేశవ్యాప్తంగా పార్టీ వ్యూహాలను ఆయనే రచించేవారు. అటువంటి అగ్రనేత లొంగిపోవడం పార్టీ ఉనికిని దాదాపుగా తుడిచిపెట్టినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రచయిత బొగ్గుల శ్రీనివాస్ కేసులో ట్విస్ట్..

- సుపారీ హత్యేనని తేల్చిన పోలీసులు
- డబ్బులే కారణం
- రిజర్వాయర్‌లో మృతదేహం
- యాక్సిడెంట్ డ్రామా
- నలుగురు అరెస్ట్


2 లో

## రౌడీయిజం చేస్తే ఉపేక్షించేది లేదు బండి సంజయ్ మాస్ వార్నింగ్

- ఎమర్జెన్సీ రోజులు తిరిగొచ్చాయా?
- ఏఐఎంఐఎం-కాంగ్రెస్ చేతులు కలిపాయా?
- బీజేపీ నేతల అరెస్టుపై ఆగ్రహం
- కామారెడ్డి ఘటనపై విమర్శలు
- పోలీసులపై ప్రశ్నలు


2 లో

## ఏడాది పాటు దారుణం ఐదుగురు నిందితుల అరెస్ట్

- పోక్సో కింద కేసు నమోదు
- బాలిక బెదిరింపుల వాపోయింది
- సీడబ్ల్యూసీకి ఫిర్యాదు తర్వాత వెలుగులోకి
- స్కూల్ యాజమాన్యంపై ఆరోపణలు
- కఠిన శిక్షల కోసం డిమాండ్


2 లో

## కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డే వెరీ డేంజరస్


- హౌస్ అరెస్టులపై ఆగ్రహం
- ఎంఐఎంకు కాంగ్రెస్ మద్దతు ఆరోపణ
- "వెరీ డేంజరస్ సీఎం" వ్యాఖ్య
- కామారెడ్డి ఘటన ట్రైలర్ మాత్రమే
- ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా సవాల్


2 లో

## గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణ

### బాధితులకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ భరోసా

- మూసీ ప్రాజెక్టుపై హరీశ్ రావు విమర్శలు
- హుస్సేన్ సాగర్ నీటి ఆరోపణలు
- బాధితులకు సంతృప్తికర పరిహారం హామీ
- రాజకీయ లబ్ధి కోసం నిరసనలు
- మల్లన్న సాగర్ బాధితుల మృతులు
- ప్రతి పక్షాల వలనలో చిక్కరాదు హామీ


2 లో




# "దేశ వేదికపై నగ్న రాజకీయాలు"

## యూత్ కాంగ్రెస్ నిరసనలపై మోదీ ఆగ్రహం

- ➪"అంతర్జాతీయ వేదికను మురికి రాజకీయాలకు వాడుకున్నారు"
- ➪మీరట్ మెట్రో ప్రారంభోత్సవం అనంతరం మోదీ స్పందన
- ➪ట్రేడ్ డీల్ అంశంపై కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు
- ➪నిరసనలో పాల్గొన్న నేతల అరెస్టు
- ➪ఇండియా కూటమి పార్టీల నుంచీ కూడా విమర్శలు
- ➪దేశ ప్రతిష్ఠ దెబ్బతిన్నదంటూ రాజకీయ దుమారం

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్)**

న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లోని యువజన కాంగ్రెస్ నాయకులు దూసుకొచ్చి.. అర్ధనగ్నంగా చేపట్టిన నిరసనలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. యూత్ కాంగ్రెస్ నిరసలను ఖండించి మోదీ.. కాంగ్రెస్ మురికి రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. దేశంలోనే అతి పురాతన పార్టీ కాంగ్రెస్ సైద్ధాంతికంగా దిగజారిపోయిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని మోదీ దుయ్యబట్టారు. మీరట్ మెట్రో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రారంభం అనంతరం ప్రదాని మోదీ మాట్లాడుతూ..

మిగతా 2 లో

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

- కామారెడ్డి వెళ్ళే ప్రయత్నం
- కార్యకర్తల సమూహం
- పోలీసుల అదుపు
- బీజేపీ vs కాంగ్రెస్ వాతావరణం
- నేతల సవాళ్ల


2 లో

## గోద్రా ఘటన తర్వాత మోదీని విమర్శించా

### బీహార్ గవర్నర్ సెన్సేషనల్ కామెంట్స్

- గుజరాత్ అనుభవం
- తప్పుగా అర్థం చేసుకున్న నాయకుడు
- దృఢ సంకల్ప నాయకుడు
- ట్రిపుల్ తలాక్ చట్టం
- భవిష్యత్ గుర్తింపు


2 లో

# పార్టీలో నేనూ వ్యతిరేక ఎదుర్కొన్న..

## డీసీసీ శిక్షణ శిబిరంలో రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు


2 లో

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కాంగ్రెస్ పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని వచ్చిన అవకాశం దుర్వినయోగం చేసుకోవద్దని సూచించారు. ఆదివారం వికారాబాద్‌లో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణా తరగతులలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. వారసత్వంగా అవకాశాలు ఎవరికీ రావని మనం చేసిన కష్టం, శ్రమ ఎప్పటికీ వృథాగా పోదన్నారు. శిక్షణను శిక్షగా భావించవద్దన్నారు. డీసీసీలుగా పార్టీ మమ్మల్నీ ఎన్నుకున్నది కాబట్టి ఈ జిల్లాపై మాదే ఆధిపత్యం మేమే అధిపతులం అని ఎవరైనా భావిస్తే అది మీరు చేసే మొదటి తప్పిదం అవుతుందన్నారు. డీసీసీ పోస్టు అనేది అధికారం కాదని ఇది కుటుంబ పెద్ద లాంటి బాధ్యత అన్నారు. పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారు ఉంటారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో కొత్తేం కాదని మహాత్మాగాంధీ నాటి నుండి కొనసాగుతోందని దీన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతే తప్ప మనల్నీ వ్యతిరేకిస్తున్నారు కాబట్టి అలాంటి వారిన పార్టీ నుంచి బయటకు తరిమేయాలని చూస్తే మీరు పార్టీకి కీడు చేసినవారవుతారన్నారు.

# ట్రంప్ సుంకాలు రద్దు చేస్తూ 'సుప్రీం' తీర్పు..

## మళ్లీ వారికే లాభం జరుగనుందా?


2 లో

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక అజెండాను ఒక్కసారిగా తలకిందులు చేసింది. అత్యవసర అధికారాలను (ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్) అడ్డం పెట్టుకుని విదేశీ వస్తువులపై విధించిన భారీ సుంకాలు రాజ్యాంగ విరుద్ధమని కోర్టు తేల్చిచెప్పింది. ఈ ఏడాది ఫిబ్రవరి వరకు అమెరికా ప్రభుత్వం వసూలు చేసిన సుమారు 130 బిలియన్ డాలర్ల నుంచి 175 బిలియన్ల డాలర్ల వరకు (రూ. 11.84 లక్షల కోట్ల నుంచి రూ. 15.94 లక్షల కోట్లు) పన్ను వసూళ్లను ఈ తీర్పుతో వెనక్కి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, ఈ భారీ రీఫండ్ ప్రక్రియలో అసలు బాధితుడైన 'వినియోగదారుడు' పూర్తిగా విస్మరించబడటం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తున్నది. గత ఏడాది కాలంగా ఆకాశాన్ని తాకిన నిత్యావసర ధరలతో అల్లాడిపోయిన సామాన్య అమెరికన్లకు ఈ తీర్పు న్యాయం చేస్తుందా అంటే, ప్రస్తుతానికి సమాధానం 'ప్రశ్నార్థకమే' అనిపిస్తున్నది.

ఆ డబ్బంతా కంపెనీలకే..

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వం ఈ సుంకాలను 'ఇంపోర్టర్స్ ఆఫ్ రికార్డ్' (దిగుమతి చేసుకున్న కంపెనీల)కు తిరిగి చెల్లించాలి.

### ముగిసిన మావోయిస్టు సాయుధ పోరాట అధ్యాయం..

## అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి సరెండర్!

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ కగార్.. గడువులోపే టార్గెట్ కంప్లీట్: దేశ వ్యాప్తంగా మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం మార్చి 31 వరకు గడువు విధించింది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. హిడ్మా వంటి భీకర నేతలు ఎన్‌కౌంటర్లలో మరణించగా.. మల్లోజు వేణుగోపాల్, ఆశన్న వంటి వారు ఇప్పటికే లొంగిపోయారు. ఇక మరో అగ్రనేత గణపతి అనారోగ్యంతో విదేశాల్లో తలదాచుకోగా, ప్రస్తుతం గ్రేహౌండ్స్ దళాలు కేవలం బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కోసం వేట కొనసాగిస్తున్నాయి. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సాగిన తుపాకీ పోరాటం, వరుస ఎన్‌కౌంటర్లు, కీలక నేతల లొంగుబాట్లు, అనారోగ్య సమస్యలతో మావోయిస్టు పార్టీ తన ప్రభావాన్ని పూర్తిగా కోల్పోయింది. తాజాగా దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి వంటి వారు జనజీవన స్రవంతిలోకి రావడంతో సుదీర్ఘ పోరాట చరిత్రకు ఎండ్ కార్డు పడినట్లైంది.

## సమ్మర్ వేళ గుడ్ న్యూస్.. ఇకనుంచి సత్వర విద్యుత్ సేవలు

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) తన వినియోగదారులకు మరింత సమర్థవంతమైన, సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఈ దిశగా వినియోగదారులు విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్ చాట్‌బాట్ సేవలను ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా స్థితి సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సేవ ద్వారా వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా విద్యుత్‌కు సంబంధించిన సమాచారాన్ని వేగంగా పొందగలుగుతారు. ప్రతి వినియోగదారుడు ఈ నంబర్‌ను తమ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవడం ద్వారా విద్యుత్ సేవలను మరింత సులభంగా, సురక్షితంగా వినియోగించుకోవచ్చని సంస్థ పేర్కొంది.

## గోద్రా ఘటన తర్వాత మోదీని విమర్శించా
## బీహార్ గవర్నర్ సెన్సేషనల్ కామెంట్స్

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): 2002 గోద్రా దుర్ఘటన తర్వాత అప్పటి గుజరాత్ సీఎం నరేంద్ర మోదీని తీవ్రంగా విమర్శించిన వారిలో తాను ఒకడినని బీహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ అలోక్ మెహతా రాసిన 'రివల్యూషనరీ రాజ్: నరేంద్ర మోదీస్ 25 ఇయర్స్' పుస్తకావిష్కరణ సభకు గవర్నర్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోద్రా ఘటనపై తాను తొందరపడి విమర్శలు చేశానని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించిన తర్వాత మోడీపై తన అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని అన్నారు. నాలుగు నెలల పాటు గుజరాత్‌లో గడిపి వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడినప్పుడు వాస్తవాలు అర్థమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు..

'ట్రిపుల్ తలాక్' అద్భుత సంస్కరణ..

నాడు నరేంద్ర మోదీని చాలా అన్యాయంగా తప్పుగా చిత్రీకరించారని, ఆయన అత్యంత తప్పుగా అర్థం చేసుకోబడిన వ్యక్తి అని అరిఫ్ మహమ్మద్ ఖాన్ కామెంట్ చేశారు. మోదీ ఓ దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి అని, ఆయన ఎప్పుడూ విశ్రాంతి తీసుకోకుండా తన లక్ష్యాల వైపు శ్రమిస్తారని కొనియాడారు. 2019లో 'ట్రిపుల్ తలాక్'ను నేరంగా పరిగణిస్తూ మోదీ ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని ఆయన అద్భుతమైన సంస్కరణగా అభివర్ణించారు. 50 ఏళ్ల తర్వాత దేశ ప్రజలు ఆయన చేసిన ఈ గొప్ప పనిని తప్పకుండా గుర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు రావును పోలీసులు అరెస్ట్ చేశారు. కామారెడ్డి వెళ్లేందుకు బయలుదేరిన ఆయనను పర్మిషన్ లేదని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో తార్నాకలోని ఆయన ఇంటివద్దకు భారీగా కార్యకర్తలు చేరుకోగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కామారెడ్డి వెళ్లి తీరుతానని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈ క్రమంలో రాంచందర్ రావు, పలువురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బీజేపీ ముఖ్యనాయకుల ఇళ్ల వద్ద పోలీసులు మోహరించారు.

ఎవరూ కామారెడ్డి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. ఇదిలా ఉంటే కామారెడ్డిలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగా వాతావరణం కనిపిస్తోంది. నేతలు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి , కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీకి బహిరంగ సవాల్ చేశారు. కలెక్టరేట్ వద్ద అన్ని విషయాలు తేల్చుకుందామని అన్నారు. ఈ ఉద్రిక్తత నేపథ్యంలోనే రాంచందర్ రావు కామారెడ్డికి వెళ్లేందుకు ప్రయత్నించగా ఉదయం నుండి ఆయన ఇంటివద్ద పోలీసులు మోహరించి అరెస్ట్ చేశారు.

## కాకరకాయ కూర వండినందుకు
## తల్లిని చంపిన కొడుకు

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మహారాష్ట్రలో దారుణం చోటు చేసుకుంది. తనకు నచ్చని కూర వండినందుకు ఓ క్రూరుడు కన్నతల్లినే హతమార్చాడు. ఈ ఘటన చంద్రపూర్ జిల్లా, డోంగర్గావ్ గ్రామంలో చోటు చేసుకుంది. పెట్కులే అనే వ్యక్తి మద్యానికి బానిసవ్వడంతో భార్య అతని విడిచిపెట్టడంతో తల్లి వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో ఫుల్లుగా తాగి ఇంటికి వచ్చిన జగదీష్ ఇంట్లో కాకరకాయ కూర వండటం చూసి తల్లితో గొడవపడ్డాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవ పెరగటంతో సహనం కోల్పోయి తల్లిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రగాయాలపాలైన తల్లి అక్కడికక్కడే మరణించింది. అనంతరం ..నేను నా తల్లిని చంపేశాను అంటూ గట్టిగా కేకలు వేస్తూ వీధిలో తిరిగాడు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## ఆరుగురు ఉగ్రవాద అనుమానితులు అరెస్ట్



న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): దేశ రాజధానిలో ఉగ్ర కుట్రకు ప్లాన్ చేస్తున్న ఆరుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు ఆదివారం తమిళనాడు లో అరెస్ట్ చేశారు. నిందితులు తమ అసలు గుర్తింపును దాచిపెట్టి, నకిలీ ఆధార్ కార్డులతో గార్మెంట్ పరిశ్రమలో పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టయిన వారిలో మిజానుర్ రెహమాన్, మహమ్మద్ షాబత్, ఉమర్, మహమ్మద్ లిటన్, మహమ్మద్ షాహిద్, మహమ్మద్ ఉజ్జల్‌గా గుర్తించారు. ముగ్గురు నిందితులు పల్లడంలో, ఇద్దరు ఉతుకుళిలో, మరో నిందితుడు తిరుమురుగన్‌పూండి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

అయితే, నిందితులంతా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నట్లుగా ప్రాథమికంగా తేలింది. ఉగ్రవాదులకు సహకరిస్తూ, దేశంలోని పలు ప్రధాన నగరాల్లో వీరు రెక్కీ నిర్వహించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో 'ఫ్రీ కాశ్మీర్' పేరిట పోస్టర్లు వేయడంలో వీరి ప్రమేయం ఉన్నట్లుగా పోలీసులు నిర్ధారించారు. ఈ భారీ ఆపరేషన్‌లో భాగంగా నిందితుల నుంచి 8 మొబైల్ ఫోన్లు, 16 సిమ్ కార్డులు, నకిలీ ఆధార్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం నిందితులందరినీ రైలులో ఢిల్లీకి తరలిస్తున్నారు. ఈ టెర్రర్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

## "దేశ వేదికపై నగ్న రాజకీయాలు"
## యూత్ కాంగ్రెస్ నిరసనలపై మోదీ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

"అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారాలని ప్రజలు కష్టపడుతుంటే.. ప్రగతిని కొన్ని పార్టీలు ఓర్వలేకపోతున్నాయి. ప్రపంచంలోనే భారీ ఏఐ సదస్సును నిర్వహించడం దేశంలో ప్రతి ఒక్కరికీ గర్వకారణం. కానీ ఈ అంతర్జాతీయ వేదికను తన నీచ, నగ్న రాజకీయాలకు కాంగ్రెస్ వాడుకుంది" అని మోదీ ధ్వజమెత్తారు.

"విదేశీ అతిథుల ఎదుట కాంగ్రెస్ నాయకులు నగ్నంగా నిలబడి నిరసన తెలిపారు. అసలు మీ నిజస్వరూపం గురించి దేశ ప్రజలందరికీ తెలుసు.., మళ్లీ కొత్తగా మీరు బట్టలు విప్పుకోవాల్సిన అవసరం ఏముంది? " అని ప్రధాని ధ్వజమెత్తారు. దేశం పరువు తీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుందని మోదీ ఆరోపించారు. తనకు వ్యతిరేకంగా తన సమాధిని తవ్వాలని చూస్తున్నారని, తన కన్నతల్లిని దూషిస్తున్నారని మండిపడ్డారు. కానీ, దేశ ప్రతిష్ఠకు సంబంధించిన వేదిక వద్ద ఇలా ప్రవర్తించడం హద్దులు మీరడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశం పరువు తీసిన వాళ్లను మందలించాల్సింది పోయి.. నిరసనకారులను కాంగ్రెస్ నాయకులు ప్రశంసించడం దురదృష్టకరమని మోదీ పేర్కొన్నారు. అయితే, ఈ ఘటనను విమర్శించిన ఇండియా కూటమిలోని పార్టీలకు మోదీ ధన్యవాదాలు తెలిపారు.

ఇక, ఏఐ సమ్మిట్‌లోకి జరిగే భారత మండపం వద్దకు ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్ ఫోటోలు ఉన్న టీ-షర్టులను ధరించి వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు.. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా భారత్, అమెరికా ట్రేడ్ డీల్‌ను వ్యతిరేకిస్తూ.. ట్రంప్‌కి మోదీ భయపడ్డారని ఆరోపించారు. అడ్డుకోడానికి అక్కడ భద్రతా సిబ్బంది ప్రయత్నించగా.. వారితో కాంగ్రెస్ యువజన నాయకులు వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనలో యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ కృష్ణ హరి, బిహార్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుందన్ యాదవ్, యూపీ ఉపాధ్యక్షుడు అజయ్ కుమార్, జాతీయ సమన్వకర్త నరసింహ యాదవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, ఇండియా కూటమిలోని సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తీవ్రంగా తప్పుబట్టిన విషయం తెలిసిందే. ఇది సరైన చర్య కాదని , దేశానికే అవమానమని ఆయన అన్నారు.

## రచయిత బొగ్గుల శ్రీనివాస్ కేసులో ట్విస్ట్..
## సుపారీ హత్యేనని తేల్చిన పోలీసులు

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రముఖ రచయిత బొగ్గుల శ్రీనివాస్ మృతి కేసులో ఊహించని ట్విస్ట్ చోటుచేసుకుంది. అతడిది సాధారణ మరణం కాదని, పక్కాగా ప్లాన్ చేసిన సుపారీ హత్య అని ఖమ్మం పోలీసులు నిర్ధారించారు. బొగ్గుల శ్రీనివాస్ హత్యకు ప్రధాన కారణం ఆర్థిక లావాదేవీలేనని స్పష్టం చేశారు. నిందితులు శ్రీనివాస్‌ను హతమార్చిన తర్వాత, ఆ మృతదేహాన్ని పాలేరు రిజర్వాయర్‌లో పడేశారని పేర్కొన్నారు. అయితే ఈ మొత్తం తతంగాన్ని ఓ కారు ప్రమాదంగా చిత్రీకరించి పోలీసులను, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిందితులు విఫలయత్నం చేసినట్లుగా దర్యాప్తులో తేలింది.

నలుగురు నిందితులు అరెస్ట్..

ఈ హత్యకు సంబంధించి ప్రధాన నిందితుడు వేణుమాధవ రెడ్డితో సహా నలుగురిని కూసుమంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను విచారించగా హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఇక బొగ్గుల శ్రీనివాస్ గతంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఒక పుస్తకాన్ని రచించిన విషయం తెలిసిందే. అయితే, ఆయన హత్యకు ఈ పుస్తకానికి ఎలాంటి సంబంధం లేదని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. కేవలం ఆర్థిక పరమైన గొడవలే శ్రీనివాస్ హత్యకు దారితీశాయని ఆయన క్లారిటీ ఇచ్చారు.

## ట్రంప్ సుంకాలు రద్దు చేస్తూ 'సుప్రీం' తీర్పు..
## మళ్లీ వారికే లాభం జరుగనుందా?

మొదటి పేజీ తరువాయి

ఇక్కడే అసలు చిక్కు వచ్చి పడింది. గత ఏడాది కాలంలో వస్తువుల ధరలు పెరిగినప్పుడు, ఆ భారాన్ని కంపెనీలు తమ లాభాల నుండి భరించలేదు.. బదులుగా 'టారిఫ్ పాస్-త్రూ' పద్ధతిలో నేరుగా వినియోగదారుడి నెత్తిన వేశాయి. ఉదాహరణకు, 10 డాలర్లు ఉండే బియ్యం సంచి ధర 18 డాలర్లకు చేరినప్పుడు, ఆ అదనపు 8 డాలర్లు సామాన్యుడి జేబు నుండే వెళ్లాయి. ఇప్పుడు ప్రభుత్వం ఆ సుంకాలను కంపెనీలకు రీఫండ్ ఇస్తే, అది ఆయా సంస్థలకు అదనపు లాభంగా మారుతుందే తప్ప, ఆ డబ్బు తిరిగి వినియోగదారుడికి అందే మార్గం లేదు. ఇప్పటికే ప్రజల నుండి అధిక ధరల రూపంలో లాభాలు గడించిన కార్పొరేట్ సంస్థలకు, ఇప్పుడు ప్రభుత్వం నుండి కూడా వేల కోట్లు అందడం 'అయాచితంగా వస్తున్న సొమ్ము' అని ఆర్థిక నిపుణులు విమర్శిస్తున్నారు.

ధరల తగ్గుదల ఒక్కటే ఏకైక ఊరట: ఈ తీర్పు వల్ల వినియోగదారులకు కలిగే ఏకైక ప్రయోజనం భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉండటం. సుంకాలు రద్దయిన నేపథ్యంలో, రాబోయే రోజుల్లో నిత్యావసరాల ధరలు 15% నుండి 20% వరకు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సగటున ఒక అమెరికన్ కుటుంబానికి ఏటా 1,300 డాలర్ల నుండి 1,700 డాలర్ల వరకు అదనపు భారం పడుతుండగా, ఇకపై ఆ ఖర్చు సగానికి తగ్గే వీలుంది. అయితే, గతంలో తాము చెల్లించిన అదనపు మొత్తానికి పరిహారం కావాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం రీఫండ్ ఇచ్చే సమయంలో ఆ మొత్తాన్ని కంపెనీలకే పరిమితం చేయకుండా, ప్రజలకు 'కన్స్యూమర్ రిబేట్స్' లేదా 'ట్యాక్స్ క్రెడిట్స్' రూపంలో పంపిణీ చేసేలా కొత్త చట్టం తీసుకురావాలని పౌర సమాజం కోరుతున్నది. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పుకు పూర్తిస్థాయి సార్థకత చేకూరుతుంది.

## గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణ
## బాధితులకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ భరోసా

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం భూ సేకరణ జరుపుతోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ మూసీ ప్రాజెక్టు పైన విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన చేయడం వాళ్లకు ఇష్టం లేదని మండిపడ్డారు. మూసీ బాగైతే హైదరాబాద్ ప్రజలు ఎప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ని గుర్తు పెట్టుకుంటారని బీఆర్ఎస్ భయం అని విమర్శించారు. గతంలో హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తానని కేసీఆర్ బడాయి కబుర్లు చెప్పారని గుర్తుకు చేశారు.

మల్లన్న సాగర్ బాధితులు చనిపోయారు..

మూసీ కోసం వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని కేటీఆర్ మాటలు చెప్పి నగర ప్రజలను మోసం చేశారని, మూసీ పేరుతో కోట్ల రూపాయలు మేశారని ఆరోపించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం భూ సేకరణ జరుపుతోందని, బాధితుల డిమాండ్ లను ప్రభుత్వం వింటుందని స్పష్టం చేశారు. వాళ్లు సంతృప్తి చెందేలా పరిహారం ఇస్తామని భరోసా ఇచ్చారు. వాళ్లని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని హరీశ్ రావు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అపార్ట్‌మెంట్‌కు నోటీసులు ఇచ్చామని అక్కడికి వెళ్లి తెగ సానుభూతి చూపిస్తున్నాడని విమర్శించారు. మల్లన్న సాగర్ కోసం 14 గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయించినప్పుడు హరీశ్‌రావుకి ఇవి గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు చర్యల వల్ల మల్లన్న సాగర్ బాధితులు అనేక మంది చనిపోయారని ఆరోపించారు.

ప్రతి పక్షాల వలలో చిక్కోద్దు..

ఒకరు గ్రామం వదలలేక ఇంట్లోనే చితి పేర్చుకుని సజీవ దహనం చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు పోలీస్‌లను పెట్టి బలవంతంగా గ్రామాల నుండి నిర్వాసితులను ఈడ్చి వేశారని అన్నారు. అందులో హరీశ్‌రావు పాపమే ఉంది.. ఆ పాపాల భైరవుడు ఇప్పుడు చిలుక పలుకులు పలుకుతున్నాడని ఫైర్ అయ్యారు. మూసీ నిర్వాసితుల పట్ల మాకు సానుభూతి ఉంది.. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి పక్షాల వలలో చిక్కోద్దు.. ప్రభుత్వంతో చర్చించి న్యాయం జరిగేలా మేము కూడా చూస్తామని భరోసా కల్పించారు.

## రౌడీయిజం చేస్తే ఉపేక్షించేది లేదు
## బండి సంజయ్ మాస్ వార్నింగ్

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రౌడీ రాజ్యం నడుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ రోజులు పునరావృతమవుతున్నాయని, ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ నేతలు దాడులకు తెగబడటం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏఐఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి అరాచకాలు సృష్టిస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. ఎంఐఎంను కాపాడటానికి కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నిస్తోందని ఫైర్ అయ్యారు. ఈ రెండు పార్టీలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో జరిగిన గొడవలకు కాంగ్రెస్సే అగ్నికి ఆజ్యం పోసిందని, బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని బండి సంజయ్ విమర్శించారు.

పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు.. బాన్సువాడ లో జరిగిన సంఘటనలపై స్పందిస్తూ.. రాళ్ల దాడి స్పష్టంగా కనిపిస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఆత్మరక్షణ కోసం ప్రయత్నిస్తే, తిరిగి తమపైనే దాడి చేశారని చెప్పడం సిగ్గుచేటని కౌంటర్ ఇచ్చారు. బాన్సువాడలో 70 మంది బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. అలాగే, బాన్సువాడ వెళ్లేందుకు ప్రయత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్ట్ చేయడం అన్యాయమని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలు అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన అరాచక ఘటనలను ప్రజలు గుర్తుంచుకోవాలని, రౌడీయిజం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు.

## పార్టీలో నేనూ వ్యతిరేక ఎదుర్కొన్న..
### డీసీసీ శిక్షణ శిబిరంలో రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కాంగ్రెస్ పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని వచ్చిన అవకాశం దుర్వినయోగం చేసుకోవద్దని సూచించారు. ఆదివారం వికారాబాద్?లో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణా తరగతులలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. వారసత్వంగా అవకాశాలు ఎవరికీ రావని మనం చేసిన కష్టం, శ్రమ ఎప్పటికీ వృథాగా పోదన్నారు. శిక్షణను శిక్షగా భావించవద్దన్నారు. డీసీసీలుగా పార్టీ మమ్మల్నీ ఎన్నుకున్నది కాబట్టి ఈ జిల్లాపై మాదే ఆధిపత్యం మేమే అధిపతులం అని ఎవరైనా భావిస్తే అది మీరు చేసే మొదటి తప్పిదం అవుతుందన్నారు. డీసీసీ పోస్టు అనేది అధికారం కాదని ఇది కుటుంబ పెద్ద లాంటి బాధ్యత అన్నారు. పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారు ఉంటారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో కొత్తేం కాదని మహాత్మాగాంధీ నాటి నుండి కొనసాగుతోందని దీన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతే తప్ప మనల్నీ వ్యతిరేకిస్తున్నారు కాబట్టి అలాంటి వారిన పార్టీ నుంచి బయటకు తరిమేయాలని చూస్తే మీరు పార్టీకి కీడు చేసినవారవుతారన్నారు.

నేను వ్యతిరేకత ఎదుర్కొన్న:

నేను పీసీసీ చీఫ్‌గా అయ్యేనాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేదని పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని చెప్పారు. కానీ నేతలందరీ ఇళ్లకు వెళ్లి వారిని కలిశాను.మీకంటే వయసులో,అనుభవంలో చిన్నవాడినే కావచ్చు. కానీ పార్టీ నాకు ఒక అవకాశం ఇచ్చింది నాకు సహకరించాలని నా ఆలోచనలు వారికి చెప్పి అందరినీ ఒప్పించాను. అందరం సమిష్టిగా కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ 2.5 శాతం నుంచి 40 శాతానికి చేరిందన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యేలుగా టికెట్లు ఇచ్చామని ఎమ్మెల్యే టికెట్లు పొందని వారికి ఎమ్మెల్సీగా ఇచ్చామన్నారు. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామన్నారు.

## ఏడాది పాటు దారుణం ఐదుగురు నిందితుల అరెస్ట్

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): అక్షరాలు నేర్పించాల్సిన గురువులే రాక్షసులుగా మారారు. విద్య నేర్చుకోవడానికి వచ్చిన ఒక మైనర్ బాలికపై ఏకంగా ఏడాది కాలంగా సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఒడిశాలోని కేంద్రపారా జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఒక ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన నలుగురు టీచర్లు, ఒక ప్యూన్‌ను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఏడో తరగతి చదువుతున్న బాధిత బాలిక గత నెలలో తన తల్లికి జరిగిన ఘోరాన్ని వివరించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఏడాది కాలంగా నిందితులు తనపై పదేపదే అఘాయిత్యానికి పాల్పడుతున్నారని, ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారని ఆమె వాపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఫిబ్రవరి 18న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ని ఆశ్రయించారు.

సీడబ్ల్యూసీ ఫిర్యాదును సీరియస్ గా తీసుకున్న పోలీసులు, పోక్సో చట్టంతో పాటు భారతీయ న్యాయ సంహిత లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేంద్ర పారా ఎస్పీ సిద్ధార్థ్ కటారియా నేతృత్వంలో విచారణ చేపట్టిన పోలీసులు.. ఎఫ్ఐఆర్ లో పేరున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఇది అత్యంత సున్నితమైన కేసు అని ఎస్పీ పేర్కొన్నారు. బాధిత బాలిక స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశామని, నిందితులను ఆదివారం కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. మహిళలపై జరిగే నేరాలను దర్యాప్తు చేసే స్పెషల్ టీమ్ సభ్యులను హెడ్ క్వార్టర్స్ నుంచి పంపించి ఈ కేసును నిశితంగా పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

ఈ దారుణంలో మరో విస్తుపోయే నిజం బయటపడింది. నిందితులు చేస్తున్న ఘోరాన్ని అడ్డుకోవాల్సిన మరికొందరు ఉపాధ్యాయులు (ఒక మహిళా టీచర్‌తో సహా), ఈ విషయాన్ని బయటకు రాకుండా నిందితులకు సహకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలి కుటుంబం ఆరోపిస్తోంది. అయితే, సీడబ్ల్యూసీకి ఫిర్యాదు చేసిన తర్వాతే తమకు విషయం తెలిసిందని స్కూల్ ప్రిన్సిపాల్ పేర్కొంటున్నారు. విద్యార్థులకు పాఠాలు నేర్పి.. వారి జీవితాన్ని తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలోని టీచర్లే బాలికపై ఇంతటి దారుణానికి పాల్పడటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు

## కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డే వెరీ డేంజరస్

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కామారెడ్డి జిల్లాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. హౌజ్ అరెస్టులతో బీజేపీ నేతలను అణిచివేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రేవంతుద్దీన్ అరాచక పాలన నడుస్తోందని విమర్శించారు. హిందువులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేపై దాడి జరిగి రెండ్రోజులు అవుతున్నా.. ఇప్పటివరకు స్పీకర్ ఆరా తీయకపోవడం దారుణమన్నారు. కేవలం 15 శాతం ఓట్ల కోసం ఎంఐఎంకు కాంగ్రెస్ నేతలు మద్దతుగా నిలుస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డి వెరీ డేంజరస్ సీఎం అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కూడా పేర్లు మార్చుకోవాలని హితవు పలికారు. శ్రీధర్ బాబు.. శ్రీధర్ బాబాగా, భట్టి విక్రమార్క భట్టి అక్రమ్‌గా మార్చుకోవాలని సూచించారు.

అక్కడే రాజీనామా చేస్తా..

అంతకుముందు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కామారెడ్డిలో శనివారం జరిగింది ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందన్నారు. తనను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారని, రేపటి నుంచే గ్రామాల్లోకి వెళ్తా ఎలా అడ్డుకుంటారో చూస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ పోటీ చేసి ఓడిపోయినప్పటికీ అభివృద్ధి విషయంలో ఆయనకు స్వాగతం పలుకుతానన్నారు. కాలేజీ భూముల విషయంలో తనపై చేసిన ఆరోపణలను నిరూపించడానికి కాంగ్రెస్ నాయకులు రావాలని, సోమవారం నేనే కలెక్టరేట్‌కు వస్తానన్నారు. అక్కడ కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తహసీల్దార్‌లు కూడా ఉంటారన్నారు. వారి సమక్షంలోనే ఆధారాలను తీసుకువచ్చి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానన్నారు.

# ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతోనే కెనాల్ పనుల నిలిపివేత





క్రాంతి న్యూస్: నర్సింగాపురం ఇటుకలపల్లి నారక్కపేట రైతుల ఆధ్వర్యంలో నర్సంపేట మండలం ఇటుకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల డీసీ–3 ఎల్ఎంసీ కెనాల్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి పాల్గొని ఈ క్రింది విధంగా మాట్లాడడం జరిగింది. ఈ యొక్క కెనాల్ దేవాదుల ఎత్తిపోతల పథకం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్యాకేజీ –5 డీసీ–3 ఎల్ఎంసీ కెనాల్ నల్లబెల్లి మండలం గొల్లపల్లి గ్రామం నుండి మేడపల్లి, ఇటుకలపల్లి, ఆకుల తండా, ముతోజుపేట మరియు రాజుపేట వరకు ఈ యొక్క కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని గత ఆరు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కానీ సంబంధిత ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ మధ్యలోనే నిర్మాణం వదిలేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనాను సంబంధిత ఇరిగేషన్ అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే నిర్మాణం చేపట్టాలని నర్సింగాపురం ఇటుకలపల్లి నారక్కపేట రైతులు కెనాల్ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. లేనియెడల దశలవారీగా రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గొర్రె మొగిలి, వాడుకారి చంద్రావు, భూసాని నరసింహస్వామి, భర్తీపాక మధు, నూకలమర్రి మహేందర్, నా. బాలాజీ, ఇటుకలపల్లి గ్రామపంచాయతీ 9వ మరియు 10వ వార్డు మెంబర్లు ఈర్ల అనిల్ కుమార్ మరియు లింగదారి శంకర్, రైతులు చెన్నమల ఆలోచన, ఓదెల ఐలయ్య, ఓదెల అశోక్, జన్ను మధు, ఎదునూరి కుమారస్వామి, సోనబోయిన కుమారస్వామి, ఇండ్ల కొమ్మలు, మండల రాజు, ఎదురబోయిన మహేష్, బూస విజేందర్, లింగదారి విజేందర్, పోగుల కుమార్ రైతులు పాల్గొన్నారు.

## ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదులాపురం నూతన చైర్మన్, వైస్ చైర్మన్, మూడో వార్డు కౌన్సిలర్ లకు సన్మానం



ఖమ్మం/ఏదలాపురం, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆదివారం ఉదయం సాయి గణేష్ నగర్ లోని, ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి భర్త సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, శాలువా లు కప్పి, బొకేలు అందచేసి సన్మానించారు. ఈసందర్బంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ, తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్, మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను కలిసి, సన్మానించామని, అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి, విజయం సాధించిన సందర్భంగా వారిని కూడా సన్మానించామని పేర్కొన్నారు. ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ ను కోరినట్లు తెలిపారు. ఈత నేర్చుకోవడానికి బాలికలు, మహిళలు కూడా వేసవిలో వస్తారని, వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు బట్టలు మార్చుకోవడానికి ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, అధ్యక్షుడు కోదాటి గిరి, ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం, గౌరవ సలహాదారులు కనకం జనార్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా, బోయిన విశ్వనాథం, ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్, ఏ.యన్.ఆర్.దోనే నాగేందర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, నల్లు వెంకట్ రెడ్డి, కొలికపాక నాగేశ్వరరావు, మద్ది నాగేశ్వరరావు, పరమేష్, మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

**హంతకులందరిని 24 గంటలలోపే అరెస్టు చేయాలి**

**హత్య నేరం కింద కేసు నమోదు చేయాలి**

**అగ్రకుల పెత్తందారుల అరెస్ట్ చేయాలని 23న కేవిపిఎస్ రాష్ట్రవ్యాప్త నిరసనలు**

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు**



డోర్నకల్ , 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 24 గంటల్లో తక్షణమే రిమాండ్ చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు

ఆదివారం కుమ్మెర గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబాన్ని కెవిపిఎస్ ప్రజా సంఘాల జిల్లా నాయకత్వంతో కలిసి పరామర్శించారు. ఘటనా పూర్వపరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం నాగర్ కర్నూల్ డిఎస్పి కార్యాలయంలో డీఎస్పీతో వివిధ సామాజిక ప్రజా సంఘాలు బాధితులతో కలిసి చర్చలు జరిపారు. పోలీసుల నిర్లక్ష్యపాత్రను ఖండిస్తూ డిఎస్పి ఆఫీసు ఎదుట భారీ రాస్తారోకో కార్యాలయం ఎదుటే వందల సంఖ్యలో వివిధ సామాజిక ప్రజా సంఘాల నాయకులు బైఠాయించారు. పెద్దపెట్టను నినాదాలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం నశించాలని అగ్రకుల పెత్తందారులందర్నీ తక్షణమే అరెస్ట్ చేయాలని బాధితకుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టించడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చెల్లిస్తాం కానీ రషీద్ ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి చెప్పరాని బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంటకనిపెట్టారని చెప్పారు చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. డిఎస్పీ శ్రీనివాస్ ముందు హంతకులపై కేసు నమోదు చేయాల్సి ఉండగా బాధితులపై కేసు పెట్టారని చెప్పారు. 8 మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయన్నారు హత్య జరిగితే ముందస్తు మర్డర్ గా అటెంప్ట్ మర్డర్ గా కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు. హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్య సమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించినట్లుగా లేదన్నారు. తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో వందలాదిగా ప్రజాసంఘాల నాయకులు నిర్వహించిన ఆందోళనకు దిగివచ్చిన డిఎస్పి 24 గంటల్లో 8 మందిని అరెస్టు చేస్తామని హత్యా నేరం కింద కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు ఫిబ్రవరి 23న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కెవిపిఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు పర్వతాలు మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో అట్టడుగు పేదలపై అగ్రకుల దురహంకారంతో దౌర్జన్యం హత్య చేసిన ఘటనను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు తమ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు పోలీసులు అధికార పార్టీ ఒత్తిళ్లకు తలగకుండా బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఘటన వివరాలు తెలుసుకొని పర్యటించనున్నారని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంతటి కాశన్న పులిజాల పరుశరాములు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ బాల పీరు, కెవిపిఎస్ జిల్లా నాయకులు గుంపెల్లి అశోక్ బత్తిని రాజు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జూపల్లి జంగయ్య సలేశ్వరం గోపాల్ కృష్ణయ్య బీసీ డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భోజరాజు శ్రీనివాసులు తెలంగాణ వ్యవసాయ కార్మికుల జిల్లా అధ్యక్షులు సి ఆంజనేయులు పి నరసింహ ఉపాధ్యక్షులు బి బాలస్వామి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి రామయ్య శివవర్మ తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షకార్యదర్శులు దశరథం అశోక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు

# యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు

**వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తాం**

**రామ్ నారాయణ కు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి**

**సమస్యలు పరిష్కరించాలని కోరిన టి.యు.డబ్ల్యూ.జె ఐ.జే.యు బృందం**

**కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు కల్పించాలని విజ్ఞప్తి**



ఖమ్మం, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో, జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్ సైట్, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటి కి టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామ్ నారాయణ సారధ్యంలో ప్రత్యేకంగా కలిసి, వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ, ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50 శాతం కార్డులు కూడా రావనే గందరగోళం, జర్నలిస్టుల లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీ లో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడానినీ తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీ.వో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని, పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో, అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని, రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని, దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల వారు కూడా తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ, ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని, మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగినాటి మాధవరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాలరావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం జాతర కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలో గల ఉన్నటువంటి ప్రఖ్యాతగాంచిన చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం, జాతర కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు మరియఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యపాగ రవి, పెరుమాండ్ల రవి, ముత్యపాగ నర్సింగరావు, సహదేవ్, ఆర్ బాలరాజు, సాగర్, కూన హరి, రాజేష్, సురేష్, నర్సింగ్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం యధాతథం-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల, నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం. ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని సూర్యాపేట లో, గల సమీకృత జిల్లా, కార్యాలయాల భవన సమావేశ మందిరంలో, యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి



మంచిర్యాల, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నెన్నెల మండలం ఆవడం గ్రామంలోని బెస్తవాడలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని గుండ్ల చెరువులో చేపల పట్టేందుకు వెళ్లిన మత్స్యకారుల్లో కునారపు లింగయ్య(58)అనే వ్యక్తి నీటిలో మునిగి మృతి చెందాడు.హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం చేపలు పట్టేందుకు ఉదయం మత్స్యకారులందరు గ్రామంలోని గుండ్ల చెరువుకు వెళ్లారు.చేపలు పడుతుండగా నీటి శాతం ఎక్కువ ఉన్నవైపు వెళ్లగా కాళ్లకు చేపల వల చుట్టుకోవడం తో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు.భార్య రామక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వృత్తి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బీద కుటుంబాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.తమ జీవనోపాధి చేపలు పట్టడమేనని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బాధిత కుటుంబం,మత్స్యకారుల సంఘం సభ్యులు కోరారు.

## నేతాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య, రక్తదాన శిబిరం కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్



కూత్బుల్లాపూర్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నియోజక వర్గంలోని గాజులరామారం ఉషోదయ కాలనీ లో దేగల సతీష్ బాబు ఆధ్వర్యంలో నేతాజీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో ఉచిత వైద్య, రక్తదాన శిబిర కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు పేదలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, అనంతరం వైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన దేగల సతీష్ సతీష్ బాబు ను కూన శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్థానిక నాయకులు కాలనీవాసులు తదితరులు

## శ్రీశ్రీశ్రీ మల్లన్న జాతరలో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గాజుల రామారం డివిజన్ పరిధిలోని మెట్టుకానిగూడలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలోమాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ప్రాంత ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. జాతర వేడుకల్లో భక్తులతో కలిసిమెలిసి పాల్గొని, సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట పట్టణ లో మూడు రోజులు నీటి సరఫరా అంతరాయం

సూర్యాపేట, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సూర్యాపేట పట్టణ ప్రజలకు తెలుపునది ఏమనగా. సూర్యాపేట పట్టణానికి,నీటిని సరఫరా చేయు,ఇమాంపేటలోని మిషన్ భగీరథ గ్రిడ్ వద్ద రానున్న వేసవి కాలం దృష్ట్యా, అత్యవసర మరమ్మతు పనులు నిర్వహించబడుచున్నందున తేదీ.24.02.2026 మంగళవారం నుండి తేదీ 26.02.2026 గురువారం వరకు. పట్టణంలో నీటి సరఫరా మూడు రోజుల పాటు, నిలిపివేయబడుచున్నది. కాబట్టి ముందస్తుగా, ప్రతి కుటుంబం అవసరాలకు సరిపడా త్రాగునీటిని ఇండ్లలో నిల్వ చేసుకోవాలని, అనవసర వినియోగం మరియు నీటి వృథాను నివారించాలని మనవి చేస్తున్నాము. తెలియపరిచినవారు మున్సిపల్ శాఖ.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతం, శ్రీ మల్లన్న జాతర మహోత్సవాలలో పాల్గొన్న పలు సీనియర్ నాయకులు కమిటీ సభ్యులు



కుత్బుల్లాపూర్ , 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గాజులరామారంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మడ మల్లన్న జాతర మహోత్సవాలు– భక్తిశ్రద్ధలతో పాల్గొన్న బీజేపీ నాయకులు మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ శ్రీ శ్రీ మల్లన్న జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి.ఈ పవిత్ర మహోత్సవంలో స్థానిక బీజేపీ నాయకులు, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, జె.కె. శేఖర్ యాదవ్,కూన రాఘవేంద్ర గౌడ్ రావుల పృథ్వి పాల్గొని అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై ఆ దేవుళ్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వారితో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రధానంగా అంజలి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, భరత్ కుమార్, సందీప్, ముత్యంపాగా నర్సింగ్ రావు, యాదగిరి, సత్యనారాయణ, మంజునాథ్ తదితరులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాలుపంచుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి పాలనలో బహుజనులకు రక్షణ కరువు!

### పాలన చేతకాకుంటే ముఖ్యమంత్రి రాజీనామ చేయాలి!

### బీసీ పసి బిడ్డ ప్రాణాలు తీసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి!

### బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ఎల్. విజయ్ కాంత్!



దంతలపల్లి, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బహుజనుల ప్రాణాలకు రక్షణ లేదని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఇంచార్జి ఎల్. విజయ్ కాంత్ విమర్శించారు.ఆదివారం దంతలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మూడు నెలల బీసీ చాకలి బిడ్డ ప్రాణాలు బలిగొన్న ఆధిపత్య వర్గాల వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రాన్ని పాలించడం రేవంత్ రెడ్డికి చేతకాకుంటే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.హోమ్ శాఖను తన వద్దే పెట్టుకొని పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డికి రాష్ట్రంలో బహుజన కులాల వ్యక్తులపై దాడులు,దౌర్జన్యాలు జరుగుతుంటే ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు.బాధిత కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం చేసి రక్షణ కల్పించాలన్నారు.రాబోయే రోజుల్లో బహుజన సమాజం ఏకమై దొరల

## వయోవృద్ధులకు చేయుత ఆశ్రమం ఆసరా..!

### వయో నిరుపేద వృద్ధులకు ఇంటికి వచ్చి భోజనం అందజేత



వనపర్తి, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నిరుపేద వయో వృద్ధులకు రోజు వారి గా ఆహారం అందించే చేయుత ఆశ్రమం నుంచి పెద్దమందడి మండల కేంద్రంలో అల్వల గ్రామంలో నాలుగురికి రోజు రెండు పూటలా భోజనంను చేయుత ఆశ్రమ ఆధ్వర్యంలో అల్వల మాజీ సర్పంచ్ పెద్ద వెంకట్ రెడ్డి చేతుల మీదుగా భోజనం ను అందజేశారు.పెద్ద వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో నిరుపేదలకు వారి ఇంటికి వచ్చి రోజు రెండు పూటల భోజనాన్ని అందిస్తారని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని దాతల సహకారంతో ముందుకు వెళుతుంది దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేయూత ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దాతలుగా వచ్చి నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని దాతలు వచ్చి ముందు ముందు మంచి కార్యక్రమాలు చేసుకుందామని వారు అన్నారు.కార్యక్రమంలోసర్పంచ్ రాజా మహేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ సుజాత బీమ్మన్నా యాదవ్,రవీందర్ రెడ్డి, గ్రామస్తులు వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల హక్కులు అమలు చేయాలి

### -లేదంటే ప్రజాక్షేత్రంలో తగిన సమాధానం చెబుతాం

### ఉద్యమకారుల వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు



గీసుకొండ, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 నుంచి రాష్ట్ర ఆవిర్భావం వరకు అలుపెరుగని పోరాటం చేసిన వేలాది మంది ఉద్యమకారులు తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను పణంగా పెట్టి ఆర్థిక, శారీరక, మానసికంగా తీవ్రమైన నష్టాలు చవిచూశారు. 25 సంవత్సరాల త్యాగాలకు నేటికీ సరైన గుర్తింపు దక్కకపోవడం బాధాకరం. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలు అమలు చేయాలి, ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం,నెలకు 25,000 గౌరవ వేతనం, డబుల్ బెడ్రూమ్ ఇల్లు, పిల్లలకు ఉచిత విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం, గుర్తింపు కార్డు బస్సు, రైలులో ఉచిత ప్రయాణం,ఉచిత వైద్యం ఇవి అమలు కాకుండా రెండున్నర సంవత్సరాలు గడవడం ఉద్యమకారుల గుండెల్లో మంట రేపుతోంది. మన కంటే వెనుకబడిన రాష్ట్రాలైన చత్తీస్గడ్, జార్ఖండ్ లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు, అభివృద్ధిలో ముందున్న తెలంగాణలో ఎందుకు ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో ఉద్యమకారుల తరఫున గొంతు విప్పిన ప్రస్తుత రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ ఉద్యమకారులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలే నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారు. కానీ ప్రస్తుతం ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని అంశాలపై ప్రజాధనం ఖర్చు చేస్తూ ఉద్యమకారుల హక్కులను పక్కనబెట్టడం అన్యాయం. ఉచిత మహిళా ప్రయాణం పేరిట టీజీఎస్ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా బలహీనపరుస్తూ, కార్మికుల ఉద్యోగ భద్రతను గాలికి వదిలేయడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ విలీన ప్రక్రియను నిలిపివేసి, ప్రయివేటీకరణ దిశగా తీసుకెళ్తే అది తెలంగాణ ఆత్మగౌరవానికే దెబ్బ అని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని గుర్రం రఘు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## మల్లన్న...ప్రజలందరినీ సల్లంగా చూడు

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గాజుల రామారం 125 డివిజన్ మెట్కని గూడ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. మల్లన్న దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు పిఎసిఎస్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, యాదగిరి యాదవ్, సత్యనారాయణ యాదవ్, పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాలరాజు యాదవ్, ఆంజనేయులు యాదవ్,గోపాల్ యాదవ్, నాగేష్ యాదవ్, బాల మల్లేష్ యాదవ్, భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో రూ. 22 లక్షల చోరీ..



చౌటుప్పల్, 22 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో తాళం వేసి ఉన్న ఇంట్లో భారీ చోరీ ఘటన చోటుచేసుకుంది. బీరువాలో దాచి ఉంచిన రూ.22 లక్షల నగదు గుర్తుతెలియని దుండగులు అపహరించడంతో పట్టణంలో కలకలం రేగింది. చౌటుప్పల్ పోలీసుల కథనం ప్రకారం... చౌటుప్పల్ పట్టణానికి చెందిన లింగంపల్లి నరసింహ శనివారం ఉదయం తన భార్యతో కలిసి హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ చదువుతున్న తన కూతురు వద్దకు వెళ్లారు. అదే రోజు రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపు తెరిచి ఉండటం గమనించారు. అనుమానం వచ్చి లోపలికి వెళ్లి పరిశీలించగా.. బీరువాలో దాచి ఉంచిన రూ.22 లక్షల నగదు కనిపించలేదు.

సోమవారం ప్లాట్ రిజిస్ట్రేషన్ ఉండడంతో ఆ నగదును సిద్ధంగా ఉంచినట్లు బాధితుడు తెలిపారు. తన భార్య ఒంటిపై ఉన్న బంగారాన్ని మొత్తం బ్యాంకులో కుదువపెట్టి రుణం తీసుకున్నట్లు నరసింహ వెల్లడించారు. అదే నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు వాపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌లను రంగంలోకి దించి ఆధారాలు సేకరించారు. పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ జి. మన్మధకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# బీట్‌రూట్‌తో మీ ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది



మచ్చలేని, మెరిసే, అందమైన చర్మం కావాలని అందరూ కోరుకుంటారు. దాని కోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. సీరమ్, క్రీమ్ అని రకరకాల రసాయనాలను చర్మానికి రాస్తూ ఉంటారు. సంక్లిష్టమైన చర్మ సంరక్షణ దినచర్యలో ఒక భాగమైపోయిందని చెప్పవచ్చు. అయితే కొన్నిసార్లు అత్యంత ప్రభావవంతంగా పని చేసే నివారణలు ప్రకృతి నుండి వస్తాయని మీకు తెలుసా. ముఖ సౌందర్యాన్ని పెంచడంలో బీట్‌రూట్ ఎంతో సహాయపడుతుంది. ప్రకృతి నుండి సహజంగా లభించే ఈ బీట్‌రూట్ గొప్ప పోషకాలను కలిగి ఉంటుంది. దీనిని ఉపయోగించడం వల్ల సహజంగానే ఆరోగ్యకరమైన మెరుపును సొంతం చేసుకోవచ్చు. బీట్‌రూట్ ను వాడడం వల్ల తక్షణ గులాబీ రంగును మనం పొందవచ్చు. ముఖంపై పింక్ గ్లో కోసం బీట్‌రూట్ ను ఉపయోగించే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**బీట్ రూట్ ఫేస్ మాస్క్..**

బీట్‌రూట్ ను ఉపయోగించే సులభమైన మార్గాల్లో ఫేస్ మాస్క్ ఒకటి. దీనిని తయారు చేసుకోవడానికి గాను ఒక టీ స్పూన్ బీట్‌రూట్ రసంలో ఒక టీ స్పూన్ తేనె లేదా పెరుగు వేసి బాగా కలపాలి. తరువాత దీనిని ముఖానికి రాసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం తాజాగా పింక్ గ్లోతో కనిపిస్తుంది. బీట్‌రూట్ ను స్క్రబ్ లాగా కూడా ఉపయోగించుకోవచ్చు. బీట్‌రూట్ రసంలో కాఫీ లేదా చక్కెర వేసుకోవాలి. తరువాత కొద్దిగా తేనె వేసి కలపాలి. దీనిని చర్మంపై వృత్తాకార దిశలో రాస్తూ మర్దనా చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ఉండే మురికి, మృతకణాలు తొలగిపోయి ముఖం తాజాగా, అందంగా కనిపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన తరువాత కళ్లు, ముఖం కొద్దిగా ఉబ్బినట్టు కనిపిస్తాయి. ఈ వాపును తగ్గించడంలో బీట్‌రూట్ ఐస్ క్యూబ్స్ ఎంతగానో సహాయపడతాయి.

**బీట్ రూట్ ఐస్ క్యూబ్స్..**

ఈ ఐస్ క్యూబ్స్ ను తయారు చేసుకోవడానికి నీటిలో బీట్‌రూట్ రసం వేసి కలిపి ఐస్ ట్రేలో పోయాలి. ఈ నీటిని రాత్రంతా ఫ్రిజ్ లో ఉంచి ఐస్ గా మారిన తరువాత ముఖంపై అప్లై చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల వాపు తగ్గడంతో పాటు చర్మం ప్రకాశవంతంగా, బిగుతుగా తయారవుతుంది. ఇక బీట్‌రూట్ ను టోనర్ గా ఉపయోగించుకోవచ్చు. బీట్‌రూట్ రసాన్ని రోజ్ వాటర్ తో కలిపి స్ప్రే బాటిల్ లోకి బదిలీ చేసుకోవాలి. రాత్రి నిద్రించే ముందు ముఖంపై స్ప్రే చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మ రంధ్రాలు బిగుతుగా మారడంతో పాటు చర్మం కూడా సహజంగా గులాబీ రంగును సంతరించుకుంటుంది. బీట్‌రూట్ శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించడంతో పాటు చర్మ సౌందర్యాన్ని మెరుగుపరచడంలో కూడా అనేక రకాలుగా మనకు సహాయపడుతుంది. దీనిని ఉపయోగించడం వల్ల సహజంగా, ఎటువంటి ఖర్చు లేకుండా చర్మ ఆరోగ్యాన్ని, సౌందర్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# పాలను తాగితే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయా..?



పాలు మనిషి ఆహారంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ఎముకలు, కండరాలకు మద్దతు ఇచ్చే పోషకాలు పాలల్లో అనేకం ఉంటాయి. పాలను తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని చెప్పవచ్చు. అయితే అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్నవారికి పాలు తీసుకోవాలా వద్దా అనే సందేహం కలుగుతుంది. ఒక గ్లాస్ పాలు కూడా వారికి గందరగోళాన్ని కలిగిస్తాయని చెప్పవచ్చు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్న వారు పాలను తీసుకోవాలా.. వద్దా.. లేదా మితంగా తీసుకోవాలా.. ఒకవేళ పాలను తీసుకుంటే ఎంత మోతాదులో , ఎటువంటి పాలను తీసుకోవాలి.. వంటి అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె సమస్యలకు కారణమవుతాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యం ప్రభావితం అవుతుంది.

**కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి పాల ఎంపిక..**

పాలు జంతు సంబంధిత ఆహారం కాబట్టి ఇందులో కొలెస్ట్రాల్ స్థాయిలను ప్రభావితం చేసే కొవ్వులు ఉంటాయి. అయితే అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడే వారు పాలను పూర్తిగా మానేయడం సరి కాదని వైద్యులు చెబుతున్నారు. శరీర ఆరోగ్యాన్ని బట్టి అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి పాలను ఎంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనుల్లో ఫలకాలు ఏర్పడేలా చేస్తాయి. ఈ పరిస్థితిని అథెరోస్క్లెరోసిస్ అంటారు. చెడు కొలెస్ట్రాల్ రక్తనాళాలను ఇరుకుగా చేసి గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో 200 ఎమ్జి/డిఎల్ కంటే తక్కువ కొలెస్ట్రాల్ ఉండడం వల్ల రక్తప్రవాహం సజావుగా సాగుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. పాలల్లో ఉండే కొవ్వు పదార్థాన్ని బట్టి కొలెస్ట్రాల్ స్థాయిలపై ప్రభావం పడుతుంది. సంతృప్త కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. తక్కువ కొవ్వు, మొక్కల ఆధారిత పాలు సాధారణంగా సురక్షితమైనవని వైద్యులు చెబుతున్నారు.

**పాలను పూర్తిగా మానేయాల్సిన పనిలేదు..**


అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు పాలను పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదని సరైన పాలను ఎంపిక చేసుకుంటే సరిపోతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కొలెస్ట్రాల్ తో బాధపడే వారు ఆవు పాలను తీసుకోవడం మంచిది. వీటిని పరిమితంగా తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగకుండా ఉంటాయి. వెన్న తీసిన పాలను తీసుకోవడం ద్వారా కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగకుండా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. గేదె పాలు 8 నుండి 10 శాతం కొవ్వును కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు వేగంగా పెరుగతాయి. కనుక అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు ఈ పాలను తీసుకోకపోవడమే మంచిది. ఇక మేక పాలు ఆవు పాల కంటే కొద్దిగా కొవ్వును ఎక్కువగా కలిగి ఉంటాయి. కనుక వీటిని కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు మితంగా తీసుకోవడం మంచిది.

**వృక్ష సంబంధ పాలు అయితే..**

అంతేకాకుండా కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు మొక్క ఆధారిత పాలను తీసుకోవడం సరైన ఎంపిక అని వైద్యులు చెబుతున్నారు. బాదం పాలల్లో మంచి కొలెస్ట్రాల్ కు మద్దతు ఇచ్చే ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు ఉంటాయి. సోయా పాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ శోషణ తగ్గుతుంది. ఓట్స్ పాలల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు వారి కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి సరైన పాలను ఎంచుకోవాలని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు మొక్కల ఆధారిత పాలను ఎంచుకోవడం మంచిదని దీర్ఘకాలికంగా సురక్షితమైన ఎంపికలు అని తక్కువ కొవ్వు కలిగిన పాలను రోజుకు 1 లేదా 2 కప్పుల మోతాదులో తీసుకోవాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు.

# జుట్టు రాలడం తగ్గాలంటే ఈ పోషకాలు అవసరం..

**వీటిని రోజూ తీసుకోవాలి..**



అందమైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడుతూ ఉంటారు. అయినప్పటికీ చాలా మందికి అందమైన జుట్టును సొంతం చేసుకోవడం ఒక కల లాగానే ఉంటుందని చెప్పవచ్చు. ఒత్తైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలనుకునే వారు హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు జుట్టు పెరుగుదలకు అవసరమయ్యే సప్లిమెంట్స్ ను కూడా తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఈ సప్లిమెంట్స్ జుట్టు పెరుగుదలలో గణనీయమైన మార్పును తీసుకు వస్తాయని వారు సూచిస్తున్నారు. జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం, జుట్టును మందంగా, ఒత్తుగా చేయడం, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడం వంటి పనులను సప్లిమెంట్స్ నిర్వహిస్తాయని చెప్పవచ్చు. కనుక జుట్టు పెరుగుదలకు అవసరమైన వివిధ రకాల సహజ సప్లిమెంట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**బయోటిన్..**

జుట్టు పెరుగుదలకు మద్దతు ఇచ్చే వాటిల్లో బయోటిన్ ఒకటి. జుట్టు నిర్మాణానికి అవసరమయ్యే కెరాటిన్ అనే ప్రోటీన్ ను సంశ్లేషణ చేయడంలో ఈ బి విటమిన్ సహాయపడుతుంది. చాలా మంది బయోటిన్ లోపంతో బాధపడుతూ ఉంటారు. దీంతో జుట్టు రాలడం, పలుచగా తయారవ్వడం, జుట్టు విరిగిపోవడం వంటివి జరుగుతాయి. జుట్టు సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఆహారంలో గుడ్లు, గింజలు, తృణ ధాన్యాలు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఈ విటమిన్ లోపంతో మరింత ఎక్కువగా బాధపడే వారు బయోటిన్ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల జుట్టు సమస్యల నుండి సులభంగా బయటపడవచ్చు. సా పాల్మెట్టో అనే సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా బట్టతలతో బాధపడే వారు ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ సప్లిమెంట్ జుట్టు రాలడాన్ని తగ్గించడంతో పాటు జుట్టు తిరిగి పెరిగేలా ప్రోత్సహిస్తుంది. బట్టతలతో బాధపడే వారు ఎక్కువగా సింథటిక్ చికిత్సలను తీసుకుంటూ ఉంటారు. అలాంటి వారు సా పాల్మెట్టో సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా చికిత్స అవసరం లేకుండా సహజంగా తిరిగి జుట్టును పొందవచ్చు.


**అశ్వగంధ..**

జిన్సెంగ్ ( అశ్వగంధ) ను సాంప్రదాయ వైద్యంలో చాలా కాలంగా వాడుతున్నారు. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలకు రక్తప్రసరణ పెరుగుతుంది. జుట్టు కుదుళ్లు బలంగా తయారవుతాయి. జుట్టు తెల్లగా మారడాన్ని అకాల బూడిద రంగును నివారించడంలో జిన్సెంగ్ ఎంతో సహాయపడుతుంది. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం ద్వారా లేదా జుట్టుకు అప్లై చేయడం ద్వారా ఒత్తుగా, ఆరోగ్యవంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. సాధారణంగా వయసు పెరిగే కొద్ది కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీని వల్ల జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. జుట్టు రాలడం ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలచర్మం ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు బలంగా తయారవుతుంది.

**రోజ్‌మేరీ ఆయిల్..**

జుట్టు రాలడాన్ని తగ్గించడంలో రోజ్‌మేరీ ఆయిల్ కూడా చక్కగా పని చేస్తుంది. జుట్టు సాంద్రతను గణనీయంగా పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, చుండ్రు సమస్యను తగ్గించడంలో, మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో రోజ్‌మేరీ ఎంతో సహాయపడుతుంది. ఈ మధ్యకాలంలో జుట్టు సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత, రసాయనాలు కలిగిన ప్రొడక్ట్స్ ను వాడడం, ఒత్తిడి వంటి వివిధ కారణాల వల్ల జుట్టు రాలడం ఎక్కువవుతోంది. ఇటువంటి సమస్యలతో బాధపడే వారు ఆయా చెప్పిన సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ఈ సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు సమస్యలు తగ్గడంతో పాటు మొత్తం జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతమైన, ఒత్తైన, కాంతివంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

KR TV క్రాంతి
సోమవారం 23 ఫిబ్రవరి 2026



# క్రీడలు

epaper.krtvnews.com



## శ్రీలంకను వణికించిన ఇంగ్లాండ్ స్పిన్నర్లు.. 95 పరుగులకే కుప్పకూలిన లంక!






టీ20 ప్రపంచ కప్ సూపర్-8 పోరులో ఇంగ్లాండ్ జట్టు ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. బ్యాటింగ్‌లో తడబడ్డా.. బౌలింగ్‌లో అద్భుతమే చేసి శ్రీలంకను చిత్తు చేసింది. కేవలం 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకుంటూ, లంకను 95 పరుగులకే కుప్పకూల్చి 51 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. తక్కువ స్కోరే కదా అని తేలికగా తీసుకున్న శ్రీలంకకు నిజానికి ఇంగ్లాండ్ బౌలర్లు చుక్కలు చూపించారు. కేవలం 146 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లీష్ స్పిన్నర్లు హిమాలయమంత భారీ స్కోరుగా మార్చేశారు. పల్లెకెలె వేదికగా జరిగిన సూపర్-8 పోరులో విల్ జాక్స్, ఆదిల్ రషీద్ ధాటికి లంక బ్యాటర్లు క్రీజులోకి రావడం, వెళ్లడం అన్నట్లుగా సాగింది. చివరకు 95 పరుగులకే లంక చేతులెత్తేయడంతో ఇంగ్లాండ్ 51 పరుగుల భారీ విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో శ్రీలంకపై తమ ఆధిపత్యాన్ని చాటుతూ వరుసగా 12వ విజయాన్ని నమోదు చేసింది ఇంగ్లాండ్.

సాల్ట్ మెరుపులు.. వెలలాగే స్పిన్ మ్యాజిక్

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్‌కు శ్రీలంక స్పిన్నర్ దునిత్ వెలలాగే (3/26) చుక్కలు చూపించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ ఫిల్ సాల్ట్ (40 బంతుల్లో 62) ఒంటరి పోరాటం చేశాడు. సాల్ట్ మినహా మిగిలిన బ్యాటర్లెవరూ లంక బౌలింగ్‌ను తట్టుకోలేకపోవడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులు మాత్రమే చేయగలిగింది.

పేకమేడలా కూలిన లంక బ్యాటింగ్

స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. జోఫ్రా ఆర్చర్ వేగానికి, విల్ జాక్స్ స్పిన్ ధాటికి లంక టాప్ ఆర్డర్ పేకమేడలా కూలిపోయింది. పవర్‌ప్లే ముగిసేసరికి 34 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కెప్టెన్ దాసున్ షనక (30) కాసేపు ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. ఇంగ్లీష్ స్పిన్నర్లు ఆదిల్ రషీద్ (2/13), విల్ జాక్స్ (3/22), లియామ్ డాసన్ (2/27) సమిష్టిగా విరుచుకుపడటంతో శ్రీలంక 16.4 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌట్ అయింది. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో శ్రీలంకకు ఇది మూడవ అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్లు ఏకంగా 7 వికెట్లు పడగొట్టారు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఇంగ్లీష్ స్పిన్నర్లకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. అటు బ్యాటింగ్‌లో విఫలమైనా.. బౌలింగ్‌లో మ్యాజిక్ చేసిన విల్ జాక్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును దక్కించుకున్నాడు.

## వరల్డ్‌కప్ ట్రోఫీతో గూగుల్ సీఈవో..



పొట్టి ప్రపంచకప్ ఫీవర్ ప్రపంచమంతా పట్టుకుంది. నాకౌట్ మ్యాచ్‌ల వేళ.. అభిమానులే కాదు పలురంగాల దిగ్గజాలు సైతం క్రికెట్‌కు సలామ్ అంటున్నారు. ఈ జాబితాలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సైతం చేరిపోయారు. అహ్మదాబాద్‌లో భారత్, దక్షిణాఫ్రికా సూపర్ 8 మ్యాచ్ సందర్భంగా ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ తో కలిసి ప్రపంచకప్‌ను మైదానంలోని తీసుకువచ్చారు.

పదో సీజన్ టీ20 ప్రపంచకప్ టోర్నీకి మాజీ ఆటగాళ్లు.. సాంకేతిక నిపుణులు కొత్త కళ తీసుకొస్తున్నారు. భారత పర్యటనలో ఉన్న గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తనకు ఆటపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందర్‌కు భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ క్రికెట్ పాఠాలు నేర్పారు.

'ఫుల్ షాట్' ఎలా ఆడాలో గిల్ చూపించాడు. ఓ ఇలానా? అని గూగుల్ బాస్ ఆసక్తిగా గమనించారు. అనంతరం బ్యాట్ అందుకున్న సుందర్ ఫుల్ షాట్ ఆడి సంబురపడ్డారు. అహ్మదాబాద్ స్టేడియం చేరుకున్న సుందర్ టాస్ అనంతరం.. వరల్డ్‌కప్ ట్రోఫీతో తళుక్కుమన్నారు. భారత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్‌తో కలిసి ట్రోఫీని మైదానంలోకి తీసుకొచ్చారాయన.

## కొడుక్కి రూ.4 కోట్ల గిఫ్ట్ ఇచ్చిన హార్దిక్.. పక్కనే నటాషా




భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య తన కుమారుడికి ఖరీదైన బహుమతి ఇచ్చాడు. ఐదేళ్ల అగస్త్యకు ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారును గిఫ్ట్‌గా అందించాడు. దీని విలువ సుమారు రూ.4 కోట్లు ఉంటుంది. ముంబయిలోని ఓ కారు షోరూమ్‌లో అగస్త్య కారు కీని అందుకున్నాడు. ఆ సమయంలో అగస్త్య తల్లి నటాషా సైతం అక్కడే ఉంది. దీనికి సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 2020లో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహమాడిన హార్దిక్.. 2024లో విడిపోయారు. మరోవైపు హార్దిక్.. మహిక శర్మతో రిలేషన్‌షిప్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఆమెతో అనుబంధానికి గుర్తుగా హార్దిక్.. తన మెడపై రెండు చిరుత చిత్రాలతో పాటు వాటి మధ్యలో 'ఎం' అనే అక్షరాన్ని పచ్చబొట్టు వేయించుకున్నాడు.

## ఐపీఎల్ 2026లో ధోనీ ఆడతాడా?



ఐపీఎల్ 2026 సీజన్‌కు రంగం సిద్ధమవుతున్న వేళ, తలా అభిమానులకు ఉత్కంఠతో ఒక విషయం గురించి ఎదురు చూస్తున్నారు. ఇంతకీ ఆ విషయం ఏంటో తెలుసా.. ఈ సీజన్‌లో ఎంఎస్ ధోనీ మళ్లీ మైదనంలోకి అడుగుపెడతాడా లేదా అనేది. తాజాగా క్రికెట్ అభిమానులకు అత్యంత సంతోషకరమైన వార్త అందింది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'తలా' ఎంఎస్ ధోనీ రాబోయే సీజన్‌లో బరిలోకి దిగడం ఖాయమైంది. దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టమైన ప్రకటన చేశారు.

ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అంటే ధోనీ, ధోనీ అంటే సీఎస్‌కే అన్నంతగా ఫ్యాన్స్ నమ్ముతారు. 44 ఏళ్ల వయసులో కూడా ధోనీ మైదానంలోకి వస్తున్నాడంటే ఆ క్రేజే వేరు. అయితే, గత కొంతకాలంగా ధోనీ రిటైర్మెంట్‌పై రకరకాల ఊహాగానాలు వస్తున్నాయి. వీటన్నింటికీ తెరదించుతూ, చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ విశ్వనాథన్ ఒక జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో "ధోనీ తప్పకుండా వచ్చే సీజన్ ఆడతాడు" అని స్పష్టం చేశారు. దీంతో మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ సమరంలో ధోనీ హెలికాప్టర్ షాట్లను చూసేందుకు అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

కెప్టెన్సీ మార్పుపై ఉత్కంఠ..

ఐదుసార్లు చెన్నైకి టైటిల్ అందించి, విజయవంతమైన కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న ధోనీ, ఇప్పటికే సారథ్య బాధ్యతలను యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి మెగా వేలానికి ముందు చెన్నై జట్టులోకి సంజు శాంసన్ చేరడం ఆసక్తికరంగా మారింది. సంజు రాకతో జట్టు కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే చర్చ మొదలైంది. రుతురాజ్ కొనసాగుతారా లేదా సంజు శాంసన్‌కు పగ్గాలు అప్పగిస్తారా అనేది చూడాలి.

## టీమిండియా సెమీఫైనల్ ముంబైలో జరగదా.?




2026 టీ 20 వరల్డ్ కప్‌లో సూపర్-8 మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచిన నాలుగు జట్లు సెమీ-ఫైనల్స్ చేరనున్నాయి. షెడ్యూల్ ప్రకారం, భారత్ సెమీ ఫైనల్స్‌కు చేరితే ఈ మ్యాచ్ ముంబై లోని వాంఖడే స్టేడియంలో జరుగుతుంది. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రం భారత్ తన మ్యాచ్‌ను కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆడే అవకాశం కూడా ఉంది. భారత్ ఎక్కడ ఆడాలనేది పాకిస్తాన్‌పై ఆధారపడి ఉంది. ఒక వేళ పాకిస్తాన్‌తో భారత్ తలపడాల్సి వస్తే కొలంబోలోనే సెమీ ఫైనల్ జరుగుతుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీని నిర్వహిస్తున్నాయి. పాకిస్తాన్ తన మ్యాచులన్నింటిని శ్రీలంకలో ఆడుతుంది. భారత్ సూపర్-8 గ్రూపులో మొదటిస్థానంలో నిలిచి, పాకిస్తాన్ రెండో స్థానంలో నిలిచినా, లేదా భారత్ రెండో స్థానంలో నిలిచి, పాక్ మొదటిస్థానంలో నిలిచినా, ఈ రెండు జట్లు సెమీ-ఫైనల్‌లో తలపడుతాయి. ఇలా జరిగితే, మార్చి 5న వాంఖడే స్టేడియంలో భారత్ తన సెమీఫైనల్ ఆడకుండా, మార్చి 4న కొలంబోలో సెమీ ఫైనల్ ఆడుతుంది. తేదీ మారడానికి కారణం భారత్‌లో మార్చి 4న హోలీ పండగ ఉండటమే. "భారత్, పాకిస్తాన్ సెమీస్‌లో తలపడితే ఆ మ్యాచ్ కొలంబోలో జరుగుతుంది. పాకిస్తాన్ కాకుండా వేరే టీంలో భారత్ తలపడాల్సి వస్తే సెమీ ఫైనల్ ముంబై వేదికగా జరుగుతుంది" ఇలా ఐసీసీ షెడ్యూల్ తయారైంది.

KR TV క్రాంతి
# సినిమా న్యూస్
epaper.krtvnews.com

## చైతన్యపురిలో అనుపమ సందడి



హైదరాబాద్ చైతన్యపురిలో సినీ నటి అనుపమ పరమేశ్వరన్ సందడి చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఓ జ్యూవెలరీ షోరూంను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూంలోని ఆభరణాల కలెక్షన్‌ను ఆమె పరిశీలించారు. ప్రారంభోత్సవానికి అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనుపమతో ఫొటోలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## నాని-సుజిత్ మూవీలోకి ఇద్దరు బాలీవుడ్ భామలు..



నేచురల్ స్టార్ నాని తాజాగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ది ప్యారడైజ్ సినిమాలో మాస్ అవతారంలో కనిపించబోతున్నాడు. క్లాస్ చిత్రాల హీరోగా పేరొందిన నాని, ఇప్పుడు పూర్తిగా మాస్ పాత్రల్లో ప్రయత్నిస్తున్నారు. 'దసరా' మరియు 'హిట్ 3' విజయాల తరువాత ఈ ప్రయత్నం మరింత ఆసక్తికరంగా మారింది. సినిమా షూటింగ్ పూర్తి కాకముందే, నాని తదుపరి చిత్రానికి 'ఓజీ' ఫేమ్ దర్శకుడు సుజిత్ తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ కొత్త యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నాని సరసన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. పాన్ ఇండియా ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి త్రిప్తిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. అంతేకాక, మరో కీలక పాత్రలో అలనాటి అతిలోక సుందరి మాధురి దీక్షిత్ ను సంప్రదించినట్లు టాక్ వినిపిస్తోంది.



ఆమె పాత్ర నాని తల్లి పాత్రనా లేక మరో కీలక పాత్రనా అనే విషయం ఇంకా సస్పెన్స్‌గా ఉంది. ఒకవేళ మాధురి దీక్షిత్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఇది ఆమె తొలి తెలుగు సినిమా అవుతుంది. సుజిత్, నానిని ఇప్పటివరకు చూడని విధంగా స్టైలిష్‌గా ప్రదర్శించడానికి భారీ ప్లాన్ సిద్ధం చేశాడట. ఈ వార్తలపై అధికారిక ప్రకటన త్వరలో రాబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

## 'జై హనుమాన్' మొదలైంది..



సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'జై హనుమాన్' ఒకటి. ఎప్పుడో ప్రకటించిన ఈ సినిమా.. పట్టాలెక్కేందుకు ఆలస్యమవుతూ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు హంపీలోని అంజనాద్రి బెట్ట వేదికైంది. రిషబ్‌శెట్టి దంపతులు , తేజ సజ్జా , దర్శకుడు ప్రశాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు. సంబంధిత వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.ఇతిహాసంతో కూడిన సూపర్‌హీరో మూవీ 'హను-మాన్'కు 'జైహనుమాన్' సీక్వెల్. ఈ రెండూ 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో భాగమే. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏంటి? దాన్ని నిలబెట్టుకోవడానికి ఏం చేశాడు? అన్న నేపథ్యంతో 'జై హనుమాన్' రూపొందుతోంది. ఈ సినిమాలో ఆంజనేయ స్వామిగా రిషబ్‌శెట్టి నటిస్తున్నారు. 'హను-మాన్'లో హనుమంత్‌గా నటించిన తేజ సజ్జా ఈ చిత్రంలోనూ అదే పాత్రలో కనిపించనున్నారు. మరో హీరో రానా దగ్గుబాటి ఓ కీలక పాత్ర పోషించే అవకాశాలున్నట్లు చర్చ జరుగుతోంది.

## 'మా ఇంటిబంగారం' రిలీజ్ అప్పుడే



గతేడాది 'శుభం'లో అతిథి పాత్రతో అలరించిన సమంత.. ఈ వేసవిలో థ్రిల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'మా ఇంటిబంగారం' . ఈ సినిమా విడుదల తేదీ తాజాగా ఖరారైంది. మే 15న రిలీజ్ చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా సమంత ప్రకటించారు.

దర్శకురాలు నందినిరెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సమంతతోపాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య నటిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తుండటం విశేషం. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అందులో.. కుటుంబ సంప్రదాయాలకు విలువ ఇచ్చే కోడలి పాత్రలో అమాయకంగా కనిపిస్తూనే.. మరోవైపు యాక్షన్‌తో అదరగొట్టారు సమంత. నందిని- సమంత కాంబోలో ఇంతకుముందు 'జబర్‌దస్త్', 'ఓ బేబీ' సినిమాలొచ్చిన సంగతి తెలిసిందే.

మరోవైపు, మే 15న 'న్యూటన్స్ థర్డ్ లా' విడుదల కానుంది. కర్మ సిద్ధాంతం ఇతివృత్తంగా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న సినిమా ఇది. సుమంత్ హీరో. రాజేశ్ కర్ణ దర్శకత్వం వహిస్తున్నారు.

## కిల్లర్ సినిమా ఆకట్టుకుంటుంది



హీరోయిన్ జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కిల్లర్ టీజర్ హైదరాబాద్‌లో విడుదల అయ్యింది. డైరెక్టర్ సుకు పూర్వాజ్ ఈ సినిమాను మల్టీ లేయర్ స్క్రీన్‌ప్లే, సైఫై థ్రిల్లర్‌గా రూపొందించారని తెలిపారు. జ్యోతి పూర్వాజ్ ఆరేడు క్యారెక్టర్స్‌లో నటించి యాక్షన్ సీక్వెన్సులు పూర్తి చేశారు. టీమ్ సభ్యులు తమ అనుభవాలను పంచుకుని, సినిమా టెక్నికల్ క్వాలిటీపై నమ్మకం వ్యక్తం చేశారు. ట్రైలర్ త్వరలో రిలీజ్ అవుతుందని మేమర్స్ తెలిపారు.

## "ఇలా ఎవరు తినిపిస్తారు.?"






విడుదలకు ముందే ది కేరళ స్టోరీ 2 వివాదాలకు కేంద్రంగా మారింది. ముఖ్యంగా కేరళలో అధికార కమ్యూనిస్ట్ పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్, అలాగే సీఎం పినరయి విజయన్ ఈ సినిమాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, కేరళను ఉగ్రవాద కేంద్రంగా చూపిస్తున్నారని విమర్శించారు. బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా సినిమా ట్రైలర్‌లో ముస్లింహిందూ కుటుంబ సీన్ చూపిన విధానాన్ని అసత్యంగా, సమాజాన్ని విడదీసే ప్రాపగండాగా అభివర్ణించారు. ఆయన చెప్పినట్లు, నిజ జీవితంలో ఎవరూ అలా బలవంతంగా బీఫ్ (గొడ్డు మాంసం) తినిపించరని, కనీసం కిచిడీ కూడా బలవంతం చేయరని చెప్పారు. సినిమా కేవలం డబ్బు సంపాదన కోసం తీసినట్లు, వాస్తవాలకు దూరంగా ఉందని విమర్శించారు. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, విపుల్ అమృత్‌లాల్ షా నిర్మాణంలో, ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదల కాబోతోంది.

## 7 ఫిలింఫేర్లతో.. సాయి పల్లవి అరుదైన రికార్డ్..

దక్షిణాది సినీ ఇండస్ట్రీలో గ్లామర్ కంటే నటనకే పెద్దపీట వేసే అతికొద్ది మంది హీరోయిన్లలో సాయి పల్లవి ఒకరు. మేకప్ లేకుండా వెండితెరపై మెరిసే ఈ సహజ నటి, తాజాగా తన ఖాతాలో మరో అరుదైన మైలురాయిని చేర్చుకుంది. తాజాగా జరిగిన ఫిలింఫేర్ అవార్డుల వేడుకలో 'అమరన్' సినిమాకు గాను ఉత్తమ నటిగా అవార్డు అందుకోవడంతో, ఆమె కెరీర్‌లో మొత్తం 7 ఫిలింఫేర్ అవార్డులు చేరాయి.

మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో మొదలైన ఆమె ప్రస్థానం, నేడు భారతీయ సినిమాలోనే అత్యుత్తమ నటిగా కీర్తించబడే స్థాయికి చేరింది. ఇప్పటివరకు ఆమె అందుకున్న ఫిలింఫేర్ అవార్డుల జాబితా చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే..

1. ప్రేమమ్: బెస్ట్ యాక్ట్రెస్ డెబ్యూ (మలయాళం) 2. ఫిదా: ఉత్తమ నటి (తెలుగు), 3. శ్యామ్ సింగరాయ్: ఉత్తమ నటి (తెలుగు) , 4. లవ్ స్టోరీ: ఉత్తమ నటి (తెలుగు), 5. గార్గి: ఉత్తమ నటి (తమిళం) , 6. విరాటపర్వం: ఉత్తమ నటి క్రిటిక్స్ (తెలుగు) ,7. అమరన్: ఉత్తమ నటి (తమిళం లేటెస్ట్)

ఒకే నటి వేర్వేరు భాషల్లో, విభిన్నమైన పాత్రలతో ఇన్ని అవార్డులు అందుకోవడం ఒక రికార్డు అనే చెప్పాలి. ముఖ్యంగా గతేడాది విడుదలైన 'అమరన్'లో ఇందు రెబెకా వర్గీస్ పాత్రలో ఆమె పండించిన భావోద్వేగాలకు ఫిలింఫేర్ జ్యూరీ ఫిదా అయిపోయింది. ప్రస్తుతం ఆమె చేతిలో హిందీలో 'రామాయణ' వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ వేగంతో వెళ్తే భవిష్యత్తులో ఆమె మరిన్ని రికార్డులు తిరగరాయడం ఖాయం.



## అసౌకర్యంగా అనిపించేది

నటి తాప్సీ దక్షిణాది చిత్ర పరిశ్రమపై మరోసారి కామెంట్స్ చేశారు. తన కొత్త సినిమా 'అస్సీ' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సౌత్ ఇండస్ట్రీలో తాను ఇబ్బంది పడినట్లు తెలిపారు. గ్లామర్ సన్నివేశాలు, పాటలకు సంబంధించి.. మరింత ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశంతో ప్యాడెడ్ బ్రా ధరించాలని సౌత్ ఫిల్మ్‌మేకర్స్ తనపై ఒత్తిడి తెచ్చేవారని ఆరోపించారు. సినిమా సెట్స్‌లో వందలాది మంది ముందు ఇలాంటివి చెప్పడం అసౌకర్యంగా అనిపించేదన్నారు. దక్షిణాది, భోజ్‌పురి సినీ పరిశ్రమల్లో హీరోయిన్ల నాభిపై ఎక్కువగా దృష్టి పెడతారని వ్యాఖ్యానించారు. తాప్సీ కామెంట్లపై నెట్టింట చర్చ జరుగుతోంది.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, #####, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com